గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 15-12-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-12-15 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-12-16 | 2023-12-17 | 2023-12-18 | 2023-12-19 | 2023-12-20 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 1.0 | 1.0 | 1.0 | 1.0 | 1.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 28.0 | 28.2 | 27.9 | 27.6 | 27.5 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 19.6 | 19.8 | 19.5 | 19.2 | 18.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 87 | 88 | 90 | 90 | 88 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 72 | 75 | 78 | 75 | 76 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 3 | 5 | 6 | 5 | 4 |
| గాలి దిశ (డిగ్రీ) | 75 | 80 | 85 | 90 | 90 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 5 | 4 | 4 | 4 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 27-28 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 18-20 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

జామ, దానిమ్మ, టమోటా వంటి పంటలలో పండు ఈగ నివారణకు మిథైల్ యూజనాల్ ఎరలు ఎకరాకు 6-8 చొ.న అమర్చుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం కనిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుతున్నందున వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా బీమ్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • వేరుశనగ విత్తే రైతులు తప్పనిసరిగా ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మి.లీ. + 4 మి.లీ. నీరు కిలో విత్తనానికి చొ.న. కలిపి విత్తనశుద్ధి చేసి ఆరిన తరువాత టేబుకోనజోల్ 1 గ్రా. కిలో విత్తనానికి చొ.న. కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి. • ఎకరాకు 60-70 కిలోల విత్తనం చొ.న వాడి, వరుసకు వరుసకు మధ్య 22.5 సెం.మి. మరియు మొక్కకు మొక్కకు మధ్య 10 సెం.మి. చొ.న. వుంచి, చ. మీ. కు 44 మొక్కలు చొ.న. ఉండేలా చూడాలి. |
| వరి | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వరిలో ఆకుముడత ఆశించేందుకు అవకాశం ఉన్నందున నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. (లేదా) అసిఫేట్ 1.5 మి.లీ./ లీ. నీటికి |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గి మంచుతో కూడిన చల్లని వాతావరణం వున్న ప్రాంతాలలో వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా ట్రైసైక్లాజోల్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం వరి నాట్లు చేపడుతున్న రైతులు తప్పనిసరిగా సుడి దోమ ఆశించకుండా ప్రతి రెండు మీటర్ల ఊడ్పునకు 20 సెం.మీ. చొ.న. కాలి బాటలు వదలి నాట్లు వేసుకోవాలి. |
| మినుము | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మినుము పంటలో చిత్త పురుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. /లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మినుము పంటలో కొరినోస్పోర ఆకు మచ్చ తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా హెక్సాకొనజోల్ 2 మి.లీ. (లేక) ప్రొపికొనజోల్ 1 మి.లీ. /లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | • మామిడిలో పూత మొదలయ్యే అవకాశం ఉన్నందున పొటాషియం నైట్రేట్ 10 గ్రా. మరియు ఫార్ములా-4, 5 గ్రా. /లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |